నేడు డయల్ యువర్ డీఎం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 29 : ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో సోమవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కే కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజల సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కోసం 9959226002 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించారు.

ఘనంగా మహంకాళి మాతా ఆలయ వార్షికోత్సవం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 29 : జిల్లాకేంద్రంలోని మహాలక్ష్మి వాడలోని మహంకాళిమాతా ఆలయ మూడో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహంకాళి మాతా చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. కాలనీలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది. పసుపు చల్లుకుంటూ డీజే ముందు అమ్మవారి పాటలపై భక్తులు నృత్యాలు చేశారు. శోభాయాత్రలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నృత్య కిన్నెర అవార్డు పొందిన కళాకారిణి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 29: శ్రీ రాగరమ్య కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇండియా, కెనడా, అమెరికాలోని కూచిపూడి కళాకారులకు నిర్వహించిన ఆన్‌లైన్ ఇంటర్నేషనల్ నృత్య పోటీలో ఆదిలాబాద్‌కు చెందిన కళాకారిణి దువాస హర్షిని ప్రథమ బహుమతి గెలుచుకుంది. కూచిపూడి నృత్య విభాగంలో బాల కేంద్రం నుంచి సీనియర్ విభాగంలో ప్రదర్శన ఇచ్చిన హర్షిని ఉత్తమ ప్రతిభ కనబర్చింది. దీంతో దువాస హర్షినిని బాల కేంద్రం పర్యవేక్షకులు మిట్టు రవి, చంద్రకళ దేవి, బాల కేంద్రం తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు గడ్డం రవీందర్, ఉపాధ్యక్షురాలు సృజన, ప్రధాన కార్యదర్శి వర్ష కాంబ్లీ, రుచిత, అనూష అభినందించారు.

అవార్డు పొందిన దువాస హర్షిని

నేడు మండలంలో ఎమ్మెల్యే జోగు రామన్న పర్యటన

జైనథ్, అక్టోబర్ 29 : మండలంలో ఎమ్మెల్యే జోగు రామన్న సోమవారం పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు చేసి, తన సొంత గ్రామమైన దీపాయిగూడలో రోడ్ షోలో ప్రచారాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. దీంతోపాటు ఆనంద్‌పూర్, కూర, కరంజి, ఉమ్రి, కాప్రి, బెల్లూరి, బెల్గాం, మాకోడ గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం చేయనున్నందున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

హరీశ్‌రావు పర్యటన ప్రతిపక్షాలకు ట్రైలర్

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 29 : రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ఆదిలాబాద్ పర్యటన కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా సీఎం కేసీఆర్ సభ సమయంలో చూపిస్తామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంత్రి హరీశ్‌రావు పర్యటనలో బైక్ ర్యాలీ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నూతనోత్సాహంతో ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నారు. ఆదివారం పట్టణంలోని న్యూ హౌజింగ్ బోర్డు కాలనీ జోన్ వన్‌లో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. స్థానికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన అభివృద్ధి పనుల తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, రోడ్డు, డ్రైనేజీ ఇతరత్రా సౌకర్యాల కల్పనకు రూ.కోట్ల నిధులు వెచ్చించినట్లు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ఐటీ టవర్ నిర్మాణాన్ని సైతం చేపడుతున్నామని వివరించారు. అదేవిధంగా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తయితే కాలనీ దశ మారుతుందని అన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పవన్ నాయక్, ఆవుల వెంకన్న, కలీం, ఇబ్బు, శరత్, కలీం, గణేశ్, చందర్, శ్రీకాంత్, మున్నీ, షీల, లక్ష్మి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం: ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కరపత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ భరత్ కుమార్, వార్డు అధ్యక్షుడు అనిల్ కాంబ్లే

ఇంటింటి ప్రచారం..

ఎదులాపురం, అక్టోబర్ 29 : ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా జోగు రామన్నను మరోసారి గెలిపించాలని వార్డు కౌన్సిలర్ భరత్ కుమార్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్, రాంమందిర్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో భరోసా ఇస్తుందన్నారు. నూతన మ్యానిఫెస్టోను వివరించారు. సౌభాగ్యలక్ష్మి కింద రూ.3వేలు, రూ400కు వంట గ్యాస్, రైతు బీమా తరహాలోనే సామన్య ప్రజలకు రూ.5 లక్షల బీమా, ఆరోగ్య శ్రీ కింద రూ.15లక్షల వరకు సహాయం వంటి పథకాలను వివరించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. ఆయన వెంట వార్డు ఇన్‌చార్జి అనిల్ కాంబ్లే, నాయకులు సంతోష్ ,వెంకటి, నాగ ఉన్నారు.

భీం ఆశయాలను కొనసాగించాలి

ఉట్నూర్ : కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఉట్నూర్, అక్టోబర్ 29 : ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల వారు కుమ్రం భీంను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్ పేర్కొన్నారు. కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మంగం విషంరావ్, సార్‌మేడీ మెస్రం దుర్గు, మర్సుకోల తిరుపతి, పుర్క బాపురావ్, హన్మంత్‌రావ్, నైతం చిత్రు, సోనేరావ్, వినాయక్‌రావ్, మడావి తిరుపతి, కుమ్ర వెంకటేశ్, ఆత్రం లక్ష్మణ్, జంగు పాల్గొన్నారు.

మాల్కుగూడలో ..

బేల,అక్టోబర్ 29: మండలంలోని బాది గ్రామ పంచాయతీ పరిధిలోని మాల్కుగూడలో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో ఆదివారం కుమ్రం భీం వర్ధంతి నిర్వహించారు. ముందుగా కుమ్రం భీం విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంతల వినోద్, గ్రామస్తులు ఆశన్న, ఆదివాసీ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

బేల: కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీనాయకులు, గ్రామస్తులు

బాధిత కుటుంబానికి చేయూత

భీంపూర్, అక్టోబర్ 29 : తాంసి మండలం పొన్నారి గ్రామానికి చెందిన రాజనాల శ్రీధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాల సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు ఆదివారం పరామర్శించి రూ. 38వేల నగదు, సరుకులు అందజేశారు. ఇక్కడ గంపల ప్రభాకర్, అల్లూరి భూమన్న, సింగరి ప్రశాంత్, ప్రభాకర్, సూరం భగవాండ్లు , బాబన్న, మల్లన్న, ముచ్చ రఘు ఉన్నారు.

బీఆర్ఎస్వీ సమావేశంలో నాయకులు

ఉట్నూర్: సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఉట్నూర్, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ఆదివారం బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ తమకు దిశ నిర్దేశం చేశారన్నారు. రానున్న ఎన్నికలలో తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఇందులో భాగంగా ఇతర పార్టీల పోస్టులకు ధీటుగా తమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. ఇంటింటికీ, గడపగడపకూ ప్రచారం సాగాలని తెలిపినట్లు వివరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్వీ నాయకులు

నార్నూర్, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి బీఆర్ఎస్వీ నాయకులు ఆదివారం తరిలివెళ్లారు. మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరల మహేందర్, ఇర్ఫాన్, భరద్వాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్వీ నాయకులు